ఆదివారం
సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM






: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-11-2025,గురువారం


# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ భారీ వర్షాలు



**హైదరాబాద్, నవంబర్13:** తెలుగురాష్ట్రాల్లో చలితీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఈక్రమంలో మరోసారి ఆకాశం మబ్బులతో నిండిపోనున్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడన వ్యవస్థ రూపుదిద్దుకుంటుందని అధికారులు వెల్లడించారు. ఈ అల్పపీడనం నవంబర్ 17న ఏర్పడేఅవకాశం ఉండగా, దాని ప్రభావంతో తదుపరి 23రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలుకురుస్తాయని తెలిపారు. ప్రజలు వాతావరణ మార్పులకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏపీలో వర్షాలు కురిసే జిల్లాలురాష్ట్రంలో పలు జిల్లాలు భారీ వర్షాలకు గురికానున్నాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలతో పాటు చలి తీవ్రతమరింతగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలుముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో వర్షాల ప్రభావం అల్పపీడన ప్రభావం తెలంగాణపైనా పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, కామారెడ్డి, వరంగల్, సిద్ధిపేట, మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేఅవకాశం ఉందనిఅంచనా. ఇకరాష్ట్రంలో నిపలుప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. ముఖ్యంగా ఆదిలాబాద్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాత్రి మరియు తెల్లవారుజామున చలితీవ్రత అధికంగా ఉండటంతో, వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. స్వెటర్లు, మఫ్లర్లు, గ్లౌస్‌లను ఉపయోగించి చల్లగాలికి రక్షణగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత



**హైదరాబాద్, నవంబర్13:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శీతల గాలులు వీచడంతో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మంటలు వేసుకుని వేడిని పొందుతున్నారు. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)ప్రాంతంలో మంగళవారం రాత్రి అత్యల్పంగా 10.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది ఈ సీజన్‌లో ఇప్పటివరకు నమోదైన అత్యంత తక్కువ ఉష్ణోగ్రతల్లో ఒకటిగా గుర్తించారు. ఈ నెలలో సగటు ఉష్ణోగ్రతలు 13 నుంచి 17 డిగ్రీల ఉదయం పొగమంచు, చలిగాలులు, రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో సగటున 4 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పడిపోయాయని తెలిపారు. ఈ నెలలో సగటు ఉష్ణోగ్రతలు 13 నుంచి 17 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందన్నారు. రాబోయే వారం రోజులు ఇదే తరహా చలి వాతావరణం ఉంటుందని వాతావరణశాఖ అంచనావేసింది. ముఖ్యంగాఆదిలాబాద్, కొమురంభీంఆసిఫాబాద్, నల్గొండ, భద్రాచలం, రామగుండం, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, పటాన్‌చెరు, నిజామాబాద్, హైదరాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ శివారు హయత్‌నగర్ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 26 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉన్నా. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రం అత్యల్పానికి పడిపోతాయన్నారు. చాలా ప్రాంతాల్లో 16 డిగ్రీలకు తగ్గే అవకాశం ఉందని. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# అప్రూవర్ గా ధర్మారెడ్డి. కల్తీ నెయ్యి కేసులో పెద్ద ట్విస్ట్



**తిరుమల, నవంబర్13:** గత బోర్డు సభ్యులు ఇక తెరపైకి! తిరుపతి:హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో ధర్మకర్తల మండలి(బోర్డు)నే కీలకమన్న (సుప్రీమ్ అని) వ్యాఖ్యలు చేసిన, కల్తీ నెయ్యి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఇఒ ఎవి ధర్మా రెడ్డి బుధవారం అప్రూవర్ గా మారడం సంచలనం కలిగించింది. కల్తీనెయ్యి సరఫరా, కాంట్రాక్టు టెండర్లు అప్పగించడం, నెయ్యి వినియోగం వంటి విషయాలు కూడా గత టిటిడి బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఇష్ట ప్రకారమే జరిగిందని సిబిఐ సిట్ కు వివరాలు వెల్లడించడంతో పెద్దట్విస్ట్ నెలకొంది. అంతేగాక 2019 జూన్ నెల నుండి 2020 అక్టోబర్ నెల వరకు టిటిడి ఇఒగా (ప్రస్తుతం విధుల్లోఉన్న ఇఒ) అనిల్ కుమార్ సింఘాల్ వ్యవహరించారని సిట్ కు ధర్మారెడ్డి చెప్పడం మరోప్రత్యేకమైన అంశం. 2019 జూన్నెలనుండి 2020 అక్టోబర్ నెల వరకు టిటిడికి అవసరమైన నెయ్యి సరఫరా చేయడానికి టెండర్లు పిలిచారా? పిలిస్తే ఎక్కడెక్కడ నుండి టెండర్లు దాఖలు చేశారు. కల్తీనెయ్యి వెనుకఏఏ డెయిరీ యాజమాన్యాలు పాల్గొన్నాయి, ఎలా టెండర్లు నిర్వహించి నెయ్యి సరఫరాకు అంగీకరించారనేది ఇప్పుడు సిట్ అధికారుల ముందు తేల్చాల్సిన పెద్ద ప్రశ్న. 2020వ సంవత్సరం నుండి 2024 మేనెల వరకు సరఫరా అయిన >>2

# బాబోయ్.. డిసెంబర్ 6న దేశంలో పలు చోట్ల పేలుళ్లకు ప్లాన్.




**న్యూఢిల్లీ, నవంబర్ 13:** ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట వద్ద జరిగిన భయానక పేలుడు ఘటన వెనుక భారీ ఉగ్రవాద కుట్ర ఉందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా షాక్‌కు గురి చేసింది ఈ ఘటన. బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకారంగా వచ్చే నెల 6న ఢిల్లీ- ఎన్సీఆర్ పరిధిలో ఆరేడు చోట్ల పేలుళ్లు జరపాలని ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు తేలింది. ఈ కుట్రను అమలు పరిచే క్రమంలో కారులో అసాల్ట్ రైఫిల్ తో ఓ డాక్టర్ పట్టుబడడం, మిగతా ఉగ్రవాదులనూ పోలీసులు అరెస్టు చేయడంతో పేలుళ్ల ప్లాన్ బెడిసికొట్టింది. సహచరులంతా పట్టుబడడంతో డాక్టర్ ఉమర్ మొహమ్మద్ ఎర్రకోట వద్ద కారులో ఆత్మాహుతి దాడి చేశాడని అధికారులు తెలిపారు. 1992 డిసెంబర్ 6న ఢిల్లీలోని బాబ్రీ మసీదును కరసేవకులు కూల్చివేసిన విషయం తెలిసిందే. రామజన్మభూమిలో మసీదు నిర్మించారనే ఆరోపణలతో కరసేవకులు ఈ కూల్చివేతకు పాల్పడ్డారు. దీనిపై పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న జైషే మహ్మద్ సంస్థ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసింది. బాబ్రీ కూల్చివేతకు ప్రతీకారంగా భారత్ లో పేలుళ్లకు పాల్పడతామని తెలిపింది. తాజాగా వచ్చే నెల 6వ తేదీన ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో పేలుళ్లకు ప్లాన్ చేసింది. పోలీసులకు పట్టుబడక ముందు ఉగ్రవాదులు ఢిల్లీలోని పలు ప్రాంతాలలో రెక్కీ నిర్వహించినట్లు తేలింది. ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ మహ్మద్ ఎరుపు రంగు కారులో ఎర్రకోటతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించాడని పట్టుబడిన ఉగ్రవాదులు వెల్లడించినట్లు సమాచారం. డాక్టర్లు కావడంతో వారిని ఎవరూ అనుమానించలేదని తెలుస్తోంది. ఈ క్రమంలోనే పేలుళ్లకు అవసరమైన ఐఈడీ సహా ఇతరత్రా ఏర్పాట్లను ఉగ్రవాదులు పకడ్బందీగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కారులో అసాల్ట్ రైఫిల్ తో డాక్టర్ పట్టుబడడంతో ఈ ఉగ్రవాద డొంక కదిలిందని, మిగతా ఉగ్రవాదులు పట్టుబడడంతో పేలుళ్ల కుట్ర భగ్నమైందని అధికారులు వెల్లడించారు.

# రైతాంగానికి బాసటగా నిలుస్తాం ధాన్యం దిగుబడి కొనుగోళ్లలో రికార్డు




**సూర్యాపేట, నవంబర్ 13:** ధాన్యం ఉత్పత్తి, దిగుబడి మరియు కొనుగోళ్లలో తెలంగాణరాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్రనీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిఅన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన ఆయన, ఈ సందర్భంగా అనేక అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ధాన్యం కొనుగోళ్లలో చరిత్ర, రైతులకు హామీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాల బారిన పడ్డ రైతాంగానికి బాసటగా నిలుస్తామన్నారు. కొనుగోళ్ల రికార్డు:తెలంగాణ రాష్ట్రంలో పండిన పంట ఆల్ టైం రికార్డ్ సృష్టించిందని, 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించుకోవడం దేశ చరిత్రలోనే ప్రథమం అన్నారు. 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. చెల్లింపులు:ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఎఫ్‌సీఐ నిబంధనల ప్రకారం తేమశాతం 17 ఉన్న ధాన్యం కొనుగోలు చేసి, 48 నుంచి 72 గంటల్లో రైతులకు మద్దతు ధరతో కలిపి బోనస్ డబ్బులు చెల్లిస్తామన్నారు. అభివృద్ధి: గరిడేపల్లి మండలంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల, కోదాడజడ్చర్ల జాతీయ రహదారిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. హుజూర్నగర్ పట్టణంలో రూ.7.5 కోట్లతో జూనియర్ కాలేజీ, రూ.4.5 కోట్లతో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నట్లు చెప్పారు. నీటి పారుదల, ఇతర పథకాలు మంత్రి పాలకీడు మండలంలో పలురోడ్డు పనులకు, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.400 కోట్లతో పాలకీడు మండలంలో పదివేల ఎకరాలకు నీరు అందించే జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని, ఈ పథకం మత్స్య కార్మికులకు ఉపాధి కల్పిస్తుందని ఆయన అన్నారు.



# బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి

**న్యూఢిల్లీ, నవంబర్13:** బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి-నవంబర్ 13 తాజారేట్లు, ప్రధాన నగరాల వారీగా వివరాలు 13/11/25:దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు బుధవారం స్వల్పంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం, అలాగే అమెరికా డాలర్ విలువల్లో మార్పులు రావడం వల్ల ఈ తగ్గుదల కనిపించింది. 24 క్యారెట్ బంగారం ధర గ్రాముకు 12,550, 22 క్యారెట్ బంగారం ధర గ్రాముకు 11,504 వద్ద నమోదైంది. ఫెస్టివ్ సీజన్ ఉన్నప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం తగ్గడం మరియు వడ్డీ రేట్లపై అంచనాలు సడలించడం కారణంగా బంగారం ధరల్లో స్వల్ప మార్పులు కొనసాగుతున్నాయి. ధరలను ప్రభావితం చేస్తున్నఅంశాల 13/11/25) నిపుణుల ప్రకారం, ఈ మధ్య బంగారం ధరల్లో కనిపిస్తున్న స్థిరత్వానికి కారణాలు ఇలా ఉన్నాయి:డాలర్ విలువ బలపడటం, పట్టణ ప్రాంతాల్లో పండుగ డిమాండ్ తగ్గడం, ద్రవ్యోల్బణం తగ్గిపోవడం, అలాగే బిళీగి రేట్ల సర్దుబాట్లు వినియోగదారుల కొనుగోలు శక్తిని ప్రభావితం చేశాయి. అంతర్జాతీయంగా బంగారం ధరఔన్స్‌కు 2,360 చుట్టుపక్కల ట్రేడ్ అవుతోంది, ఇది గత వారం కంటే స్వల్పంగా తక్కువ. వెండి ధరల్లో స్థిరత్వంవెండి ధరల్లో పెద్ద మార్పులేదు. >>2

# జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు




**హైదరాబాద్, నవంబర్13:** జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా మంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. కలెక్టర్ల నేతృత్వంలో గ్రామీణనీటి సరఫరా శాఖతో పాటు పంచాయతీరాజ్, రెవెన్యూ, అటవీ శాఖలను సమన్వయం చేసుకునే విధంగా ఈ పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేసుకొనే ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్ళాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి సూచించారు. ప్రతిరోజు పనులపురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం, పనులకు ఏమైనా అడ్డంకులు ఉంటే జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వాటిని పరిష్కరించే విధంగాచర్యలు తీసుకునేలా ఈపర్యవేక్షణ బృందాలు పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగు నీరు అందించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలల సాకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారులంతా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. నిర్దేశిత గడువు లోపు పనులు పూర్తి చేసి స్వచ్ఛమైన, శుద్ధ జలాలు ప్రజలకుఅందించేందుకు కంకణబద్ధులై పని చేయాలన్నారు. అదే సమయంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. జిల్లాల వారీగా జల్ జీవన్ మిషన్ పర్యవేక్షణ బృందాలు జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఐదుజిల్లాల్లో చేపట్టిన ప్రాజెక్టులకు అవసరం అయిననిధులసమీకరణ, పనులు వేగవంతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ పల్లెపల్లెకు శుద్ధ జలాలు >>2

# సివిల్స్ విజేతలకు అభినందనలు తెలిపిన సిఎం రేవంత్



**హైదరాబాద్, నవంబర్13:** రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. యూపీఎస్సీ మెయిన్స్ 2025 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు గత ఏడాది రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది కూడా ఈ పథకం కింద సింగరేణి సంస్థ అధ్వర్యంలో 202 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 43 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వీరందరికీ గతేడాది మాదిరిగా ఈసారి కూడా ఇంటర్వ్యూలకు సన్నద్ధం అయ్యేందుకు మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందించనున్నారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం ద్వారా లబ్ధి పొందిన 43 మంది మెయిన్స ఎంపిక కావడం అభినందనీయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గత ఏడాది ఈ పథకాన్ని ప్రారంభించగా ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 342 మంది తెలంగాణ యువత 3.62 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని సింగరేణి సంస్థ ద్వారా పొందారని తెలిపారు. నిరుద్యోగ యువత కలలను సాకారం చేయడంలో భాగంగా సివిల్స్ మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంపికిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించి ప్రతి దశలో లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. >>2

# రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష



**అమరావతి, నవంబర్13:** ఈనెల 20న తిరుపతి, 22న పుట్టపర్తిలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన, ఈనెల 14న భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ విశాఖపట్నం పర్యటన, ఈనెల 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీపుట్టపర్తి పర్యటన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ శాఖల అధికారులతో వీడియో సమావేశం ద్వారా చేయాల్సిన ఏర్పాట్లపై ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రముఖులైన వారి వారిపర్యటనలకు సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విస్తృతమైన ఏర్పాట్లు చేయాలనిఏర్పాట్ల విషయంలో ఏలాంటి లోపాలకు ఆస్కారం లేని రీతిలో విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సిఎస్ విజయానంద్ >>2

## రైతాంగానికి బాసటగా నిలుస్తాం ధాన్యం దిగుబడి కొనుగోళ్లలో రికార్డు

>> గ్రాముకు162.10,కిలోకు,62,100 వద్ద కొనసాగుతోంది.వెండి ధరలు కూడా బంగారం మాదిరిగానే అంతర్జాతీయ మార్కెట్ రేట్లు, పరిశ్రమల డిమాండ్,మరియు రూపాయిడాలర్ మారకం విలువలపై ఆధారపడి ఉంటాయి.నవంబర్ 13 నాటికి నగరాల వారీగా వెండి ధరలు (కిలోకు): ముంబై,ఢిల్లీ,కోల్‌కతా,బెంగళూరు,పుణే,అహ్మదాబాద్,వడోదరా:1,62,100చెన్నై,హైదరాబాద్,కేరళ:1,73,100 మార్కెట్ దిశ–నిపుణుల విశ్లేషణ (13/11/25)విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం,బంగారం ధరలు సమీప కాలంలో స్థిర స్థాయిలో కొనసాగే అవకాశం ఉంది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల మార్పుపై స్పష్టత వచ్చే వరకు ఇన్వెస్టర్లు వేచి ఉన్నారు.దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గి రూపాయి స్థిరంగా ఉండడంతో,బులియన్ ధరలు (బంగారం వెండి) పెద్ద మార్పుల్లేకుండా కొనసాగవచ్చని నిపుణులు చెబుతున్నారు.అయితే, ప్రపంచ రాజకీయ ఉద్రిక్తతలు పెరిగితే లేదా ఈక్విటీ మార్కెట్లు పడిపోతే,మళ్లీ బంగారం, వెండి మీద సేఫ్ హేవెన్ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

## జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు

>> రూ.1,290 కోట్లతో మొదలు పెట్టిన ప్రాజెక్టు పూర్తి అయితే ప్రకాశం పశ్చిమ ప్రాంతంలో 21 లక్షల మందికి పైగా తాగు నీరు అందించవచ్చు.ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతంగా పేరున్న ప్రకాశం పశ్చిమ భాగానికి ఈ ప్రాజెక్టు సంజీవని వంటిది.ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ పనుల పురోగతిజల్ జీవన్ మిషన్ పనుల పురోగతిలో ఉభయ గోదావరి జిల్లాలు ముందంజలో ఉన్నట్టు అధికారులు తెలిపిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని 10 నియోజకవర్గాల్లో 15.21 లక్షల మందికి తాగు నీరు అందించాలన్న లక్ష్యంతో పనులు మొదలుపెట్టాం. రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనుల్లో భాగంగా ఇప్పటికే రెండు నీటి ట్రీట్మెంట్ ప్లాంటులు, 36 నీటి సంపులు,24 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణంలో ఉన్నాయి. లక్ష 50 వేలకుపైగా ఇళ్లకు కుళాయిల కనెక్షన్లు ఇస్తాం.గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ పురోగతి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో కూడా పనులు సంతృప్తికరంగానే ముందుకు సాగుతున్నట్టు తెలుస్తోంది. మిగిలిన జిల్లాల్లో కొంత వేగం పుంజుకోవాల్సి ఉంది. పనుల పురోగతికి శాఖల సమన్వయం ముఖ్యం. అయితే ఈ ఐదు జిల్లాల పరిధిలో పలు చోట్ల సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణం కోసం భూములు అప్పగించాల్సి ఉన్న విషయాన్ని అధికారులు మా దృష్టికి తీసుకువచ్చారు.పశ్చిమ గోదావరి,చిత్తూరు జిల్లాల్లో రోడ్ల వెంట పైప్ లైన్లు వేసేందుకు రోడ్లు,భవనాల శాఖ,పంచాయతీరాజ్ శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉంది. కొన్ని చోట్ల ప్రైయివేటు భూములు సేకరించాల్సి ఉంది.ప్రకాశం జిల్లా పరిధిలో అటవీ శాఖ అనుమతులు కూడా పొందాల్సి ఉందని అధికారులు చెప్పారు.2027 నాటికి ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం జల్ జీవన్ మిషన్ పనులకు మన ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుంది. చిన్న చిన్న సమస్యల కారణంగా పనులకు ఆటంకాలు ఉంటే సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా కలెక్టర్లు వాటిని తొలగించే దిశగా ప్రయత్నాలు చేయాలి. జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేసుకోవాలి.పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ,రోడ్లు భవనాల శాఖ,అటవీశాఖ,రెవెన్యూ తదితర శాఖలకు నుంచి అధికారులు ఇందులో సభ్యులుగా ఎంపిక చేసుకోవాలి.జిల్లా కలెక్టర్లు ప్రతి వారం పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహించి పనులు వేగవంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకోవాలి. కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాని జటిలమైన సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. అదే సమయంలో పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదు.కూటమి ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పనులకు నిధుల కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తోంది.ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులు 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని పవన్ కల్యాణ్ అన్నారు.

## సివిల్స్ విజేతలకు అభినందనలు తెలిపిన సిఎం రేవంత్

>> ఈ పథకం కింద ఈ సంవత్సరం మెయిన్స్కు ఎంపికైన 202 మందిఆర్థిక సహాకారం అందించగా అందులో 43 మంది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని వివరించారు. ఇప్పటివరకు ఈ పథకం కింద3.62 కోట్లరూపాయలఆర్థికసాయంతెలంగాణయువతకుఅందించామనితెలిపారు.తెలంగాణ యువత కలలను సాకారం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రోత్సాహకం అందుకున్న 43 మంది అభ్యర్థులు సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని సింగరేణి కాలరీస్ సిఎండి బలరాం నాయక్ పేర్కొన్నారు. విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా యువతకు ఆర్థిక అవరోధాలు లేకుండా, వారి కలలను సాకారం చేసేందుకు ప్రారంభించిన ఈ పథకం రెండో ఏడాది కూడా మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు.

## పర్యటన ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

>> ఆదేశించారు.ఈ సమావేశంలో ఆయా పర్యటనల పర్యవేక్షణ రాష్ట్ర నోడలు అధికారైన టిఆర్ అండ్బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యంటి కృష్ణబాబు,జిఏడి ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, శాంతి భద్రతల అదనపు డిజి మధుసూదన రెడ్డి,వర్చువల్ గా తిరుపతి, సత్యసాయి జిల్లాల కలక్టర్లు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అప్రూవర్ గా ధర్మారెడ్డి.కల్తీ నెయ్యి కేసులో పెద్ద ట్విస్ట్

>> వెనుక ఇఒగా తన పాత్ర కేవలం నిమ్మిత్త మాత్రమేనని ధర్మారెడ్డి రెండవ రోజు బుధవారం కూడా విచారణలో అదే విషయాన్ని వెల్లడించడం ఎంతవరకు నమ్మశక్య మనేది సిట్ తేల్చేపనిలో నిమగ్నం కానుంది. రాష్ట్రంలో 2019 మే 23న వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నెల రోజులకు 2019 జూన్ 22న టిటిడి నూతన ధర్మకర్తల మండలి (బోర్డు) ఏర్పాటు చేశారు. అప్పటి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్వయాన బాబాయి వైవి సుబ్బారెడ్డిని చైర్మన్ గా నియమించారు. ఆయన నేతృత్వంలో 38 మంది వరకు జంబో పాలక మండలి ఏర్పాటైంది.కల్తీలో రసాయనాలు ఆ సభ్యుల్లో కొందరు కీలకంగా కొనుగోళ్ల కమిటీలో సభ్యులుగా కూడా వ్యవహరించారు. మరీ వారందరినీ ఇక సిట్ విచారణకు పిలుస్తుందా? లేక రేపోమాపో మాజీచైర్మన్ వైవి సుబ్బా రెడ్డిని, మరో మాజీచైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అరెస్ట్ చేస్తారా అనేది సర్వత్రా ఉత్కంఠ కలిగించే విషయంగా మారింది. 2020వ సంవత్సరం నుండి 2024మేనెల వరకు తిరుమలకు నెయ్యి సరఫరాలో కీలకంగా వున్న డెయిరీ యాజయాన్యం, నిర్వాహకులతో బాటు కాంట్రాక్టర్లను ఇప్పటికే సిట్ పలు కోణాల్లో విచారణ చేసి ఆధారాలు రాబట్టి అరెస్ట్ చేసేసింది. వారంతా రిమాండ్లో కటాకటాల్లో ఉన్నారు. ఇద్దరు ముగ్గురు బెయిల్ పై బయట వున్నారనేది సమాచారం. ఇప్పుడు గత చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ చిన్నఅప్పన్న,కల్తీలో రసాయనాలు సరఫరా చేసిన అజయ కుమార్ ను కస్టడీకి తీసుకునేందుకు సిట్ అధికారులు ఎసిబి కోర్టును ఆశ్రయించారు. 14న ఈ విషయంపై న్యాయమూర్తి తీర్పు వెలువడించనున్నారు.

## హమ్మయ్య ముగిసిన షట్ డౌన్.. బిల్లుపై ట్రంప్ సంతకం



**టర్కీ,నవంబర్ 12:**అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప రెండవ సారి ప్రమాణం చేసిన రోజునుంచి పలు కఠిన నిర్ణయాలను తీసుకుంటున్నారు.వలసవాదులపై ఉక్కుపాదాన్ని మోపి, విదేశీయుల రాకను భారీగా అడ్డుకుంటున్నారు. దీంతో ఆ దేశంలో ప్రధాన కంపెనీలకు ప్రతిభ గల ఉద్యోగులు కరువయ్యారు. ఇదే విషయాన్ని ట్రంప్ బుధవారం అంగీకరించారు.అమెరికాకు విదేశీ నిపుణుల అవసరం ఉందని చెప్పారు.ఇక నిధుల కేటాయింపులో డెమొక్రాట్లకు,రిపబ్లికన్లకు మధ్య విభేదాలు రావడంతో నిధుల కొరత ఏర్పడింది.దీంతో గత్యంతరం లేక షట్ డౌన్ నుప్రకటించింది.షట్ డౌన్ వల్ల పలు సంస్థలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయి.అమెరికా ఆర్థిక వ్యవస్థ అంతా చిన్నాభిన్నంగా మారిపోయింది. ఇదే పరిస్థితి కొనసాగితే అమెరికాను ఊహించలేనంత నష్టాలను చవిచూస్తుందని నిపుణుల హెచ్చరిక వల్ల ఎట్టకేలకు ట్రంప్ దిగొచ్చారు.ఫండింగ్ బిల్లుపై ట్రంప్ సంతకం మొత్తానికి అమెరికా ప్రభుత్వం అధికారికంగా తిరిగి ప్రారంభం అవనుంది. దీనికి సంబంధించిన బిల్లును అమెరికా ప్రతినిధుల సభ అత్యధిక ఓట్లతో ఆమోదించింది. 222209 ఓట్లతో తీర్మానాన్ని సెనేట్ పాస్ చేసింది. అధ్యక్షుడు ట్రంప్ మరికాసేపట్లో దీనిపై సంతకం చేయనున్నారు. జనవరి 2026 వరకు ప్రభుత్వ నిధులను ఈ బిల్లు ద్వారా సమకూర్చనున్నారు. దీని ద్వారా చట్టసభ సభ్యులు దీర్ఘకాలిక బడ్జెట్ ఒప్పందంపై చర్చలు జరపడానికి సమయం కూడా దొరకనుంది.ఫండింగ్ బిల్లుపై అధ్యక్షుడు ట్రంప్ కొద్ది సేపటి క్రితం సంతకం చేశారు.అవసరమైన మెజార్టీ లభించడంతో బిల్లు ఆమోదం నిధుల బిలులపై చర్చరు ముగించి,తదుపరి పరిశీలనకు తరలించడానికి సెనేట్ లో కనీసం 60ఓట్లమద్దతు అవసరం.ఈ కీలక ఓటింగ్ లో 8మంది డెమొక్రాటి సెనేటర్లు తమ పార్టీ వైఖరికి భిన్నంగా రిపబ్లికన్లకు మద్దతుగా ఓటు వేశారు. దీంతో బిల్లుకు అవసరమైన మెజార్టీ లభించి, ఆమోదం పొందింది. అయితే, సెనేట్ డెమొక్రాటిక్ నేత చక్షుమెర్ సహా పలువురు సీనియర్ డెమొక్రాట్లు ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించారు.అఫర్డబుల్ కేర్ యాక్ (ఎసిఎ) కింద ఆరోగ్య సంరక్షణ సబ్సిడీలను పొడిగించే అంశంపై స్పష్టమైన హామీ లేకపోవడమే వారి ఆందోళనకు ప్రధాన కారణం.

## 20 అంశాల కార్యక్రమం అమలుపై సమీక్ష: కమిటీ చైర్మన్ లంకా దినకర్



**వాషింగ్టన్,నవంబర్13:** సచివాలయం: డబుల్ ఇంజన్ సర్కార్ లక్ష్యం రాష్ట్రంలో ప్రపంచస్థాయి పెట్టుబడులు ఆకర్షణ గ్రామస్థాయి పెట్టుబడుల సాధికారతకు ప్రోత్సాహం దిశగా ఏపిలో జరుగుతుందని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ తెలిపారు.బుధవారం ఆయన పేషీలో విలేకర్లుతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారంతో ప్రధాని మోడీ సంకల్పం వికసిత్ భారత్ సాధనకు పెట్టుబడుల ఆకర్షణ కీలకం.ముఖ్యమంత్రి దార్శనికత మరియు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతో విశాఖలో పెట్టుబడుల సదస్సుకు ముందే 11లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షణ జరిగిందన్నారు.15 బిలియన్ డాలర్ల గూగుల్ పెట్టుబడులు నుంచి రూ.15వేలు పెట్టుబడుల వరకు ప్రతి ఒక్కరిని ఒకే స్ఫూర్తితో ప్రోత్సహిస్తున్నారు.పారిశ్రామిక ఒప్పందాలుచరిత్రలో లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు చేసుకోబోతున్న అతిపెద్ద పారిశ్రామిక వేత్తల సదస్సు విశాఖలో జరగడానికి మూడు రోజులు ముందు కనిగిరి వంటి వెనుక బడిన ప్రాంతం నుండి 17 జిల్లాల్లో ని 49 చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల పార్కులను వర్చువల్ గా ప్రారంభోత్సవం చేయడం అంటే పారిశ్రామిక సదస్సు నిర్వహిస్తున్న సమయంలో సాధారణంగా పెద్ద పరిశ్రమలపైన చర్చ జరగాల్సిన తరుణంలో చిన్న పరిశ్రమల పైన అంతే ప్రాధాన్యతతో కార్యక్రమం చేయడం ఆయనకు సాధ్యం అని నిరూపించారు.ఎంఎస్ఎంఈల సభలో కనిగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ డ్వాక్ర మహిళల సాధికారత ద్వారా ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామిక వేత్తను తయారుచేయడానికి డబుల్అంజన్ సర్కార్ పనిచేస్తుందన్నారు.ప్రధాని మోడీ సహకారం మరువలేనిది దేశంలో 30శాతంజిడిపి,40శాతం ఎగుమతులు ఎంఎస్ఎం ఈద్వారా సమకూరుతున్నాయి,ఈ శాతం ఆంధ్రప్రదేశ్ లో పెంచాలనే లక్ష్యంతో డబుల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తుంది.రాష్ట్రంలోని మూడు పారిశ్రామిక కారిడార్లు మరియు కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు ప్రధాని మోడీ సహకారం మరువలేనిది.201924 మధ్య పెట్టుబడుల ఆకర్షణలో ప్రతికూల వాతావరణం ఉండడానికి కారణం నాటి ప్రభుత్వ పాలన వైఫల్యం.ఆయ పెట్టుబడుల ద్వారా 20లక్షల ఉద్యోగాలు రాబట్టడం లక్ష్యంగా ఐటి మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహాయ సహకారాలు గ్రామాల్లో మహిళల లక్పతి దీదీలు ద్వారా డబుల్ ఇంజన్ సర్కార్ సహకారంతో పెట్టుబడుల ఆకర్షణకు ఊతం ఇస్తుంది.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పై ట్రోలింగ్



**హైదరాబాద్,నవంబర్13:** ఎగ్జిట్‌పోల్స్ ఆధారంగా కాంగ్రెస్ ఆధిక్యం జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ విజయానికి చేరినట్లు అంచనా వేయబడుతోంది.గతంలో అసెంబ్లీ,పార్లమెంట్ మరియు కాంటోన్మెంట్ ఎన్నికల్లో ఇప్పటికే విజయాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో కూడా ఆధిక్యం సాధించనున్నట్లు చూపిస్తోంది.ఈ అంచనాలు వెలువడిన వెంటనే పార్టీ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యలు చేస్తూ ట్రోల్ చేస్తున్నాయి.ప్రతీసారీ కొట్టేది మేమే, కొట్టించుకునేది మీరు.ఈసారి జూబ్లీహిల్స్‌లో కూడా విజయం మనది వంటి పోస్టులు వ్యాప్తంగా షేర్ అవుతున్నాయి.రాజకీయ అభిమానులు ఈ పోస్టలను షేర్ చేస్తూ,పార్టీ భక్తుల మధ్య ఉత్సాహాన్ని పెంపొందిస్తున్నారు.గత ఓటములను గుర్తు చేస్తూ వ్యతిరేక వ్యూహం ఇక వర్గాలు ఈ ట్రోల్‌లకు రివర్స్ కౌంటర్ ఇస్తూ,ఎన్నికలలో ఎదుర్కొన్న ఓటమిని గుర్తుచేస్తున్నాయి.లో మీరు ఓడిపోయారు,జూబ్లీహిల్స్ మర్చిపోకండి వంటి పోస్టులు వ్యాప్తి చెందుతున్నాయి.పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో తరచుగా వ్యూహాత్మకమైన పోస్టల ద్వారా ప్రజలలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గుర్తు చేస్తూ,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు.ఇరు పక్షాల సోషల్ మీడియా యుద్ధం ఈ ఉప ఎన్నికలను మరింత రమణీయంగా,ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేసింది. ఇంతకీ,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కేవలం స్థానిక రాజకీయాలే కాదు,తెలంగాణలో పార్టీ ప్రభావాన్ని అంచనా వేయడానికి ఒక కీలక పరీక్షగా మారినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

## మార్చి 18 నుంచి టెన్త్ పరీక్షలు!




**హైదరాబాద్,నవంబర్13:**తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షల తేదీలు దాదాపు ఖరారయ్యాయి. విద్యాశాఖ రూపొందించిన ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం,2026 మార్చి 18వ తేదీ (బుధవారం) నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి.ఈ షెడ్యూల్‌ను ప్రస్తుతం ప్రభుత్వ ఆమోదం కోసం పంపించినట్లు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. ఇంటర్ పరీక్షలు అదే రోజున ముగియనున్న నేపథ్యంలో,సమయానుకూలంగా టెన్త్ పరీక్షలు ప్రారంభించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఫీజుచెల్లింపు గడువును పొడిగించాలని ప్రభుత్వం ఆమోదం లభించిన వెంటనే,వచ్చే 2నుంచి3రోజుల్లో పూర్తిపరీక్షాషెడ్యూల్ విడుదలచేయనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా,పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పొడిగించాలని తెలంగాణ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ విద్యాశాఖను అభ్యర్థించింది.అనేకమంది విద్యార్థులు ఇంకా ఫీజు చెల్లింపును పూర్తి చేయలేదని,గడువు పొడిగిస్తే మరింతమంది విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొంది.

## టూరిజం హబ్‌గా విశాఖ.. నావీ సహకారం కోరిన సీఎం



**విజయవాడ,నవంబర్13:**సీఎం నారా చంద్రబాబు నాయుడు,తూర్పు నౌకాదళ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాతో విశాఖలో కీలకంగా సమావేశమయ్యారు.సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనడానికి వచ్చిన ఈ సందర్భంలో,రాష్ట్ర అభివృద్ధి,రక్షణ రంగ పరిశ్రమలు,మరియు విశాఖ భవిష్యత్ ప్రణాళికల్లో నేవీ భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చ జరిగింది. చంద్రబాబు విశాఖను నాలెడ్జ్,టెక్నాలజీ,టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని,దీనిలో నౌకాదళం సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.నేవీ మ్యూజియం వంటి అదేవిధంగా,ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రక్షణ రంగ కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.నేవీ కేవలం రక్షణ శక్తి మాత్రమే కాకుండా విజ్ఞానం, నైపుణ్యానికి ప్రతీక అని ఆయన అన్నారు.యువతలో రక్షణ రంగంపై అవగాహన పెంచేందుకు నేవీ మ్యూజియం వంటి కార్యక్రమాలు ప్రోత్సహించాలన్న సూచన చేశారు. నౌకాదళం చేపట్టే ప్రాజెక్టులకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఎర్రకోట పేలుడు కేసులో.. కాన్పూర్‌లో డాక్టర్ ఆరిఫ్ అరెస్ట్




**హైదరాబాద్,నవంబర్13:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటనలో దర్యాప్తు కీలక మలుపు తిరిగింది.ఉత్తరప్రదేశ్ ఏటీఎస్,ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్,జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో కాన్పూర్‌లోని కార్డియాలజీ ఇనిస్టిట్యూట్‌లో పనిచేస్తున్న డాక్టర్ మహ్మద్ ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గత వారం అరెస్టయిన లక్నోకు చెందిన మహిళా వైద్యురాలు షాహీన్ షాహిద్‌తో ఆరిఫ్ తరచుగా సంప్రదింపులు కొనసాగించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.షాహీన్‌ఫోన్ రికార్డుల ఆధారంగా ఆరిఫ్‌పేరుబయటపడగా,అతడిని విచారణ కోసం అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.గజ్వత్‌ఉల్‌హింద్ సమాచారం ప్రకారం,ఆరిఫ్ జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాకు చెందినవాడు మరియు నీట్‌ఎస్ఎస్ 2024 బ్యాచ్ విద్యార్థి. అతను ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా యూనివర్సిటీలో చదివినట్లు తెలిసింది. డాక్టర్ షాహీన్ షాహిద్ ఎర్రకోట పేలుడు, అలాగే ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్ మధ్య కీలక అనుసంధానంగా ఉందని ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి.జైష్ ఎమహ్మద్,అన్సార్ గజ్వత్‌ఉల్‌హింద్ వంటి ఉగ్ర సంస్థలతో సంబంధాలున్న మాడ్యూల్‌పై జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే చర్యలు చేపట్టారు. ఇదే కేసులో మరో డాక్టర్ నిసార్‌ఉల్‌హసన్ పేలుడు జరిగిన రోజు నుంచి అదృశ్యమయ్యాడు. ఉగ్రవాద సంబంధాల ఆరోపణలతో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం అతడిని ఉద్యోగం నుంచి తొలగించగా,ఆ తర్వాత అల్‌ఫలా యూనివర్సిటీ అతడిని నియమించుకున్నట్లు సమాచారం.

## రేపు జూబ్లీ కౌంటింగ్ కు సర్వం సిద్ధం

**హైదరాబాద్,నవంబర్13:**తెలంగాణలో తీవ్రఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్నిఏర్పాట్లు పూర్తయ్యాయి.యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో శుక్రవారం ఉదయం 8గంటలకు పోస్టల్‌బ్యాలెట్‌తో లెక్కింపు ప్రారంభమవుతుందని రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్వో కర్ణన్ తెలిపారు.మొత్తం 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లనులెక్కించనున్నారు.లెక్కింపుఏర్పాట్లు,భద్రత ఉపఎన్నిక బరిలో మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున, ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించారు.లెక్కింపు విధానం: 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేస్తామని అధికారులు అంచనా వేశారు. ఒక్కో రౌండ్‌కు సుమారు 45 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. మొత్తం ప్రక్రియ మధ్యాహ్నం 3 గంటలకు పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.భద్రత: ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నట్లు ఆర్వో కర్ణన్ తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అనుమతి ఉన్నవారు మాత్రమే కేంద్రం వద్దకు రావాలని హెచ్చరించారు.ఫలితాలు: ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామని, మీడియా కోసం ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తామని అధికారులుతెలిపారు.తక్కువ పోలింగ్‌పై రాజకీయ విశ్లేషణజూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోలింగ్ శాతం అతి తక్కువగా (ఉదయం 11 గంటల వరకు 20.76 ) నమోదు కావడంతో గెలుపు అవకాశాలు ఉత్కంఠను రేపుతున్నాయి. తక్కువ పోలింగ్ శాతం తమకే అనుకూలమని అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ .

## మీ డబ్బుపై ఎ.ఐ నిఘా. తేడా వస్తే నోటీసులే




**న్యూఢిల్లీ,నవంబర్13:** తక్కువ లావాదేవీలు ఉన్నప్పటికీ సేవింగ్స్ లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాల్లోఅధిక మొత్తంలో డబ్బు నిల్వ ఉండటం ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ దృష్టికి వస్తోంది.ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ, శాఖ ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ఆధారంగా ఇలాంటి అనుమానాస్పద లావాదేవీలను పర్యవేక్షిస్తోంది.గత కొంతకాలంగా తక్కువ ఉపసంహరణలు,కానీపెద్ద మొత్తంలో డిపాజిట్లు ఉన్న ఖాతాలను పరిశీలించిన తర్వాత అధికారులు అనేక అసంగతతలను గుర్తించారు. ముఖ్యంగా కొందరు వ్యక్తులు తమ రోజువారీ ఖర్చులు ఏ వనరుల ద్వారా నిర్వహిస్తున్నారో స్పష్టంగా చూపించలేకపోవడంతో, శాఖ దృష్టి మరింత కేంద్రీకృతమైంది.అధికారుల వివరాల ప్రకారం, కొందరు తమ ఆదాయం కన్నా ఎక్కువ మొత్తాన్ని బ్యాంక్‌లోఉంచి,ఖర్చులను ప్రకటించని వనరుల ద్వారా నిర్వహిస్తున్నట్లు తేలుతోంది.దీంతో వారికి పన్ను శాఖ నుండి వివరణకోరుతూ నోటీసులుజారీ అవుతున్నాయి. మునుపటివరకు ఈ విధమైన చర్యలు ప్రధానంగా వ్యాపారవేత్తల్లో కనిపించేవి. వారు తమ వ్యక్తిగత ఖర్చులను కంపెనీ ఖర్చులుగా చూపించి పన్ను మినహాయింపులు పొందేవారు. అయితే ఇప్పుడు ఈ ధోరణి ఉద్యోగులలో కూడా కనిపిస్తోంది. ఉదాహరణకు, ఒక ఉద్యోగి జీతం పొందుతూ కూడా, అద్దె ఇళ్ళ నుండి వచ్చే ఆదాయాన్ని పన్ను రిటర్న్‌లో చూపించకపోతే అది చట్టవిరుద్ధం అవుతుంది.ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థఇలాంటి పరిస్థితులను గుర్తించేందుకు, ఆదాయపు పన్ను శాఖ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను ప్రవేశపెట్టింది.ఇది కార్డు ద్వారా అనుసంధానమైన అన్ని బ్యాంక్ లావాదేవీలను విశ్లేషిస్తుంది.ఖాతాలో పెద్ద మొత్తంలో డిపాజిట్లు ఉన్నప్పటికీ, ఉపసంహరణలు సాధారణ స్థాయికి తక్కువగా ఉంటే ఆ ఖాతా ఆటోమేటిక్‌గా సస్పీషియస్ అకౌంట్”గా గుర్తించబడుతుంది.పన్ను ఎగవేతకు అవకాశం లేదనిసాధారణంగా ఒక వ్యక్తి తన ఆదాయంలో 30–40 శాతం వరకు జీవన వ్యయాలపై ఖర్చు చేయడం సహజం. కానీ ఆ రేటు కంటే చాలా తక్కువగా ఉంటే,సిస్టమ్ దాన్ని పన్ను ఎగవేత సూచనగా పరిగణిస్తుంది.పన్నుశాఖ అధికారులు ప్రజలకు హెచ్చరిస్తూ,తమ అన్ని ఆదాయ వనరులను నిజాయితీగా ప్రకటించాలని సూచిస్తున్నారు.బ్యాంక్‌లో అధిక బ్యాలెన్స్ ఉన్నప్పటికీ ఖర్చులు తక్కువగా ఉంటే,అందుకున్న నిధులమూలం స్పష్టంగా చూపించాల్సిందే. డిజిటల్ యుగంలో పన్ను ఎగవేతకు అవకాశం లేదని అధికారులు స్పష్టం చేశారు.







# నానబెట్టిన మెంతులు వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు



**ఆరోగ్యం,నవంబర్13:** నానబెట్టినమెంతులు ఆరోగ్యానికి అనేక విధాలుగా ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.వీటిలో విటమిన్‌తోపాటుఫైబర్, ఐరన్, మాంగనీస్, మెగ్నీ షియం,పొటాషియం వంటి ఖనిజాలుసమృద్ధిగా ఉంటాయి.ఉదయం నానబెట్టిన మెంతులను ఖాళీ కడుపుతో తింటే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడ తాయి.అలాగే శరీరంలో మలినాలను తొలగించి,జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. బరువు నియంత్రణకు నిత్యజీవితంలో వీటిని అలవాటుగా తీసుకోవడం బరువు నియంత్రణకు కూడాఉపయోగపడుతుంది. అయితేడయాబెటిస్ ఉన్నవారు లేదా బీపీ మందులు వాడేవారు తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకున్న తర్వాతే వీటిని తీసుకోవాలి. గర్భిణీ స్త్రీలు కూడా వైద్య సూచనలతో పరిమిత మోతాదులో మాత్రమే మెంతులు ఉపయోగించడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# రుచి, ఆరోగ్యం రెండింటికీ మేలు

**ఆరోగ్యం,నవంబర్13:**బెండకాయ, దొండకాయ వంటి కూరగాయలను వేయించేటప్పుడు కొద్దిగా వెనిగర్ కలిపితే అవి నూనె పీల్చుకోకుండా కరకరలాడుతూ ఉంటాయి. ఈ చిట్కా వంటకానికి రుచి పెంచడమే కాకుండా,కొవ్వు తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.కుంకుమ పువ్వు రుచి,రంగు మెరుగుపరచడంకుంకుమ పువ్వును వాడే ముందు కొద్దిగా వేడి చేయడం వల్ల వంటకాల్లో వేసినప్పుడు గాఢమైన రంగు మరియు అద్భుతమైన వాసన వస్తాయి.ఈ విధంగా దాని సహజ సువాసన పూర్తిగా వస్తుంది.క్రీమ్‌లేని సమయంలో ప్రత్యామ్నాయం గ్రేవీ తయారీలో క్రీమ్ లేకపోతే,మజ్జిగ మరియు పాలు చెంచా చొప్పున కలిపి ఉపయోగిస్తే సరిపోతుంది.ఇది గ్రేవీకి సాఫ్ట్ టెక్స్చర్,క్రీమీనెస్ ఇస్తుంది.బెల్లం,చింతపండునిల్వటిప్‌బెల్లం,చింత పండువంటి పదార్థాలు త్వరగా నలుపెక్కకుండా ఉండాలంటే,వాటిని ఫ్రిజ్‌లో నిల్వ చేయాలి.ఈ విధంగా అవి ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.



# ర్యాగింగ్ భూతానికి రాలిన ఐఐటీ కుసుమం


**హైదరాబాద్,నవంబర్13:**ర్యాగింగ్ నిరోధానికి కోర్టులు ఎన్ని చట్టాలు చేసినా ప్రయోజనం ఉండడంలేదు. ప్రభుత్వాలు దీన్ని అరికట్టేందుకు ఎంతగా ప్రయత్నిస్తున్నా ఫలితం ఆశించినంతగా కనిపించడం లేదు.నిత్యం ఎక్కడో ఒకచోటు ఎదో ఒక ఇన్స్టిట్యూట్లలో ర్యాగింగ్ జరుగుతూనే ఉంది.విద్యార్థులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.తాజాగా ఆర్జియుకె శ్రీకాకుళం కాలేజీలో ఇఇఇ థర్డ్‌ఇయర్ చదివే ప్రత్తిపాటి సృజన్ అనే విద్యార్థి ఓ అమ్మాయితో మాట్లాడుతున్నాడని దారుణంగా కొట్టారు ఫోర్త్ ఇయర్ సీనియర్స్.నిన్న అర్ధరాత్రి రూంలోకి తీసుకెళ్లి నాలుగు గంటలపాటు చిత్రహింసలు పెట్టారు. అంతటితో ఆగక ఎనిమిదిమంది సీనియర్లు దారుణంగా కొట్టారు.దీంతో మనస్తాపానికి గురై సృజన్ తన రూంలోకి వెళ్లి, ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ సంఘటన బయటకు రావడంతో వెంటనే కాలేజీ యాజమాన్యం దిద్దుబాటు చర్యలకు దిగింది.విద్యార్థులను సస్పెండ్ చేసిన యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులు యాజమాన్యాన్ని నిలదీసింది. తమ కుమారుడి మృతికి కారణం సీనియర్లే అని ఆరోపించారు.దీంతో వాస్తవాలను తెలుసుకున్న కాలేజీ యాజమాన్యం ఎనిమిదిమంది విద్యార్థులను సస్పెండ్ చేసింది.ప్రస్తుతం విద్యార్థులను పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు.మరణించిన విద్యార్థికి న్యాయం జరగాలని క్యాంపస్ లో తోటి విద్యార్థులు నిరసనకు దిగారు.ర్యాగింగ్ పై రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన నియమాలను ఏర్పాటుచేసింది.ర్యాగింగ్ కు పాల్పడేవారిపై ఎలాంటి ఉపేక్ష చూపరాదని,వారిని కఠినగా శిక్షించి,ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కూడా ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి.

# సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్.. ఫ్రీగా ఎక్కడ చూడొచ్చంటే?




**న్యూఢిల్లీ,నవంబర్13:**భారత క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు వేదిక సిద్ధమైంది.కోల్ కతా ఈడెన్‌గార్డెన్స్ మైదానం ఈఉత్కంఠ భరిత పోరుజరగనుంది.నవంబర్ 9వ తేదీ (శుక్రవారం) నుంచి ప్రారంభమయ్యే ఈ తొలి టెస్ట్‌తో రెండు మ్యాచ్‌ల సిరీస్‌కు శ్రీకారం చుడుతున్నారు.వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారింది.ఈ సిరీస్‌కు స్టార్ స్పోర్ట్స్‌తో పాటు జియో హాట్‌స్టార్ అధికారిక బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహరిస్తుంది.భారత్,సౌతాఫ్రికా సిరీస్ మ్యాచ్‌లు ఈ రెండు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.అయితే ఈ రెండు వేదికల్లో మ్యాచ్‌లు చూడాలంటే సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. ఫ్రీగా చూడాలంటే మాత్రం జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఫ్రీగా వచ్చే రిచార్జ్‌ప్లాన్స్ చేసుకోవాలి.అప్పుడే ఫ్రీగా చూడవచ్చు.షెడ్యూల్:తొలి టెస్ట్:నవంబర్ 14 18 వరకు (కోల్‌కతా)రెండో టెస్ట్: నవంబర్ 2226 వరకు(రాంచీ)భారత జట్టు ఇదే?శుభ్‌మన్ గిల్ (కెప్టెన్),రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్,వికెట్ కీపర్),యశస్వి జైశ్వాల్,కేఎల్‌రాహుల్,సాయిసుదర్శన్,దేవ్‌దత్‌పడిక్కల్,ధ్రువ్‌జురెల్,రవీంద్ర జడేజా,వాషింగ్టన్ సుందర్,జస్‌ప్రీత్ బుమ్రా,అక్షర్ పటేల్,నితీశ్ కుమార్ రెడ్డి,సిరాజ్,కుల్‌దీప్ యాదవ్,ఆకాశ్ దీప్.సౌతాఫ్రికా జట్టు.టెంబా బవుమా (కెప్టెన్),డివాల్డ్ బ్రెవిస్,ఎయిడెన్ మార్‌క్రమ్,కార్బిన్ బాష్,డి జోర్జి, జుబేర్ హంజా, సైమన్‌హార్మర్,మార్కోయాన్సె న్,కేశవ్ మహారాజ్,ముల్డర్,ముత్తుసామి, రబాడ,రికెల్టన్,ట్రిస్టన్ స్టబ్స్,కైల్ వెరిన్నే.

# పాసులు ఉంటే రండి.. లేకపోతే నో ఎంట్రీ: రాజమౌళి



**టాలీవుడ్,నవంబర్13:**భారత సినిమా ప్రతిష్టను ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి,తాజాగా తన అభిమానులకు ముఖ్య సూచనలు చేశారు.హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ గురించి ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ ఈవెంట్‌కు కేవలం పాస్‌లు ఉన్న వారినే అనుమతిస్తారని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఎవరైనా వెళ్లొచ్చు"అనే వార్తలను నమ్మొద్దని హెచ్చరించారు.అభిమానులందరూ క్రమశిక్షణగా వ్యవహరించాలని,ఈవెంట్‌ను జియోహాట్‌స్టార్ లో లైవ్‌గా వీక్షించవచ్చని తెలిపారు.ఈవెంట్ వేదిక వద్దకు చేరుకునే మార్గాల గురించి కూడా ఆయనవివరించారు.మీ పాసులపై క్యూఆర్ కోడ్‌లు ఉంటాయి.వాటిని స్కాన్ చేస్తే,వేర్వేరు ప్రాంతాల నుంచి వేదిక వద్దకు ఎలా చేరుకోవాలో స్పష్టమైన వీడియోల రూపంలో సూచనలు లభిస్తాయి"అని తెలిపారు.దారిపొడవునా సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పోలీసులు ఈసారి భద్రత విషయంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో పోలీసులు ఈసారి భద్రత విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని,ఇది మనందరి భద్రత కోసమేనని రాజమౌళి అన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా 18 ఏళ్లలోపు పిల్లలకు,వృద్ధులకు ఈవెంట్‌కు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారని,కాబట్టి వారు ఇళ్ల వద్ద నుంచే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎల్లుండి జరగనున్న ఈ"గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్" ఈవెంట్ ఒక అద్భుతమైన దృశ్యకావ్యంగా నిలవనుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.అతిపెద్ద లైవ్ ఫ్యాన్ ఈవెంట్‌లలో ఒకటిదాదాపు 50,000 మందికి పైగా అభిమానులు ఒకేచోట హాజరుకానుండటంతో భారత సినీ చరిత్రలోనే ఇది అతిపెద్ద లైవ్ ఫ్యాన్ ఈవెంట్‌లలో ఒకటిగా నిలవనుంది.ప్రపంచంలోనే అతిపెద్ద స్టేజ్, స్క్రీన్ (100 అడుగుల ఎత్తు, 130 అడుగుల వెడల్పు) ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేస్తుండటం విశేషం.ఇప్పటికే ఈ సినిమా నుంచి నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా జోనస్ ల ఫస్ట్ లుక్స్ విడుదలై సోషల్ మీడియాలో సంచలనం సృష్టించాయి.ముఖ్యంగా ప్రియాంక చోప్రా మందాకిని లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచింది.పసుపు చీరలో గన్ పట్టుకుని కనిపించిన ఆమె కేవలం కొద్ది నిమిషాల్లోనే ట్రెండింగ్ టాపిక్‌గా మారింది.

# అఖండ 2 నుంచి మొదటి పాట విడుదలకు సిద్ధం





**టాలీవుడ్,నవంబర్13:**అఖండ 2:ఫస్ట్ సింగిల్ విడుదలకు సిద్ధంబాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కలయికలో తెరకెక్కుతున్న కొత్త చిత్రం అఖండ 2 పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్‌ను ముంబైలోని జుహూ పీవీఆర్ వేదికగా త్వరలో ఘనంగా విడుదల చేయనున్నారు.సంగీత దర్శకుడు ఎస్.ఎస్.తమన్ ప్రకారం ఈ పాటను శంకర్ మహదేవన్ మరియు కైలాష్ ఖేర్ కలిసి ఆలపించగా,అది ప్రేక్షకులకు శక్తివంతమైన అనుభూతిని అందిస్తుందని చెప్పారు.తమన్ వ్యాఖ్య ప్రకారం,ఈ పాట వినగానే శక్తి,ఎనర్జీ లభిస్తుంది. ఇది కేవలం పాట కాదు శివుని శక్తి ప్రతిబింబం అని అన్నారు.ప్రేక్షకుల కోసం ప్రత్యేక ప్రయత్నాలు సినిమా తెలుగుతో పాటు హిందీ,తమిళం,కన్నడ,మలయాళంలో పాన్ ఇండియా స్థాయిలో విడుదల అవుతోంది.విడుదల ముందే టీజర్,ట్రైలర్,ఆల్బమ్ వంటి ప్రమోషన్లతో(2) సినిమా మీద హైప్‌ను పెంచేందుకు చిత్ర యూనిట్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది.14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రూపొందుతున్న ఈ సినిమాకు, విడుదలకు ముందు ప్రత్యేక ప్రీమియర్ షోలు ఏర్పాటు చేయడం కూడా యోచనలో ఉంది.బాలయ్య అభిమానులు ఇప్పటికే సోషల్ మీడియాలో మాస్ ఈజ్ బ్యాక్,బోయపాటి ఫైర్ రిటర్న్స్ వంటి హ్యాష్‌ట్యాగ్‌లతో చిత్రాన్ని ప్రోమోట్ చేస్తున్నారు.తెలిపారు.

# అత్యధిక ఓటింగ్ తో తనూజ టాప్




**టాలీవుడ్,నవంబర్13:**టెలివిజన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 ఇప్పుడు పదో వారంలోకి అడుగుపెట్టింది.ప్రతి వారం కొత్త ట్విస్టులు,ఎమోషనల్ డ్రామాలు,టాస్కులలో టెన్షన్-వీటన్నింటితో హౌస్‌లో గేమ్ నడుస్తోంది.కంటెస్టెంట్స్ అందరూ ఇప్పుడు ఒక్క లక్ష్యంతోనే ఉన్నారు ట్రోఫీ దక్కించుకోవడం! బీబీ రాజ్యం టాస్క్‌తో హౌస్‌లో జోష్ అలాగే వచ్చే వారం ఫ్యామిలీ వీక్ ఉండనున్నట్లు తెలుస్తోంది.ఇదంతా పక్కనపెడితే.. మొదటినుంచి టైటిల్‌రేసులో ఎక్కువగా వినిపిస్తున్న పేరు తనూజ.టాస్కులలో అంతగా పర్ఫార్మెన్స్ ఇవ్వకపోయినా.ఎక్కువగా ఫుటేజ్ ఇస్తూ బాగానే ఎంకరేజ్ చేస్తున్నారు. తనూజ నామినేషన్లలో ఉన్నప్పటికీ సేఫ్ గానే ఉంటుంది. అత్యధిక ఓటింగ్ తో టాప్ లో దూసుకుపోతుంది.కానీ ఇప్పుడు ఈ అమ్మడుకు షాక్ తగిలింది.అనుహ్యంగా ఓ కంటెస్టెంట్ టాప్ లోకి దూసుకొచ్చారు. ప్రస్తుతం పదవ వారం నామినేషన్లలో ఒక్కరు తప్ప మిగిలిన అందరూ నామినేట్ అయ్యారు.అయితే మొదటి నుంచి టాప్ లో తనూజ దూసుకుపోతుండగా.ఆతర్వాత సుమన్‌శెట్టి,కళ్యాణ్,రీతూ,భరణి, డీమాన్ పవన్ ఉన్నారు.తక్కువ ఓటింగ్ తో దివ్యతక్కువ ఓటింగ్ తో దివ్య, నిఖిల్, గౌరవ్ డేంజర్ జోన్ లో ఉండగా.ఇప్పుడు ఒక్క ఎపిసోడ్ తో ఓటింగ్ మలుపు తిరిగింది. దీంతో టాప్ లో తనూజ ప్లేస్ లోకి వచ్చేశాడు కళ్యాణ్ పడాల. నిజానికి మొదట్లో కళ్యాణ్ కు విపరీతమైన నెగిటివిటీ వచ్చింది. కానీ ఏ రోజైతే శ్రీజ రీఎంట్రీగా వచ్చి కళ్యాణ్ తప్పొప్పులు చెప్పిందో.. అప్పటి నుంచి కాస్త ఆట మార్చుకున్నాడు.ఇప్పుడిప్పుడే హౌస్ లో జన్యూన్ గా ఉంటూ ఫాలోయింగ్ పెంచుకుంటున్నాడు.ఇక ఈ వారం నామినేషన్ ఓటింగ్ లో అత్యధిక ఓటింగ్ ఓటింగ్ లో టాప్ లో కళ్యాణ్ ఉండగా.అతడితర్వాతతనూజసెకండ్‌ప్లేస్‌లోఉంది.తర్వాతరీతూచౌదరి,డీమాన్‌పవన్,భరణి,సుమన్ శెట్టి,సంజన ఉండగా.చివరగా గౌరవ్,నిఖిల్,దివ్య ఉన్నారు.ఆమెను ఈసారి ఎలాగైనా బయటకు పంపించేయాలని అయితే ఈ వారం దివ్య, నిఖిల్ ఇద్దరూ ఎలిమినేషన్ కు దగ్గరగా ఉన్నారు.గతవారం భరణి కోసం తనూజను పర్సనల్ అటాక్ చేసింది దివ్య.కావాలని తనూజను టాస్కు నుంచి తీసేయడం.అనవసరంగా వాదించడంతో ఆమెను ఈసారి ఎలాగైనాబయటకు పంపించేయాలని గౌరవ్,నిఖిల్‌కుఓట్లుగుద్దిపడేస్తున్నారు. ఇక ఈ వారం డబుల్ ఎలిమినేషన్ ఉంటే.దివ్య,నిఖిల్ ఇద్దరూ ఎలిమినేట్ ఛాన్స్ ఉంది.

# షమీ లాంటి బౌలర్లు చాలా తక్కువ మంది ఉంటారు: గిల్



**న్యూఢిల్లీ,నవంబర్ 13:**టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో పెద్దచర్చకు దారితీశాయి.దక్షిణాఫ్రికాతో జరగనున్న తొలి టెస్టు ముందు ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా గిల్ భారత జట్టు ప్రస్తుత బౌలింగ్ యూనిట్ గురించి,అలాగే సీనియర్ పేసర్ మొహమ్మద్ షమీ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.షమీ లాంటి బౌలర్లు చాలా అరుదు షమీ లాంటి బౌలర్లు చాలా తక్కువ మంది ఉంటారని ।విదీ టెస్ట్ కెప్టెన్ గిల్ అన్నారు.ఆయన్ను ఎందుకు సెలక్ట్ చేయలేదు,ఫ్యూచర్‌లో చేస్తారా అనే ప్రశ్నలకు తనకంటే సెలక్టర్లే బెటర్‌గా సమాధానం ఇవ్వగలరని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నారు.ప్రస్తుతమున్న బౌలర్లు చాలా బాగా రాణిస్తున్నారని గుర్తుచేశారు.తో జరగనున్న తొలి టెస్టులో ఆల్‌రౌండర్ లేదా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను ఆడించే విషయంపై రేపే నిర్ణయం తీసుకుంటామన్నారు.విమర్శలకు గిల్ సమాధానం?గిల్ మాత్రం తనపై వస్తున్న విమర్శలపై ప్రతిస్పందించకుండా, ఆటపై దృష్టి సారించానని చెబుతున్నాడు. "ప్రతి ఆటగాడికి తాత్కాలిక దిగువ దశలు ఉంటాయి. గిల్ భవిష్యత్ ఎంపికలు ఇప్పుడు బీసీసీఐ మరియు టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయంపై ఆధారపడి ఉన్నాయి. క్రమం తప్పకుండా కృషి చేస్తే ఫామ్ తిరిగి వస్తుంది" అని ఆయన తన స్నేహితుల మధ్య వ్యాఖ్యానించినట్లు సమాచారం. క్రికెట్ నిపుణులు మాత్రం,టీ20 ఫార్మాట్‌లో వేగం కీలకం. మంచి ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలి" అని సూచిస్తున్నారు. రాబోయే సిరీస్‌లలో గిల్ ప్రదర్శనతో విమర్శలను ఎలా తిప్పికొడతాడన్నది ఆసక్తికర అంశంగా మారింది.



# న్యూయార్క్ వీధుల్లో కావ్యమారన్, అనిరుధ్ చెట్టపట్టాలు?

**టాలీవుడ్,నవంబర్13:** దక్షిణ భారత సంగీత ప్రపంచంలో తనదైన ముద్ర వేసుకున్న ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్,ఐపీఎల్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్యమారన్ మధ్య ప్రేమాయణం నడుస్తోందని సోషల్ మీడియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కేవలంపుకార్లుగా మాత్రమే ఉన్న ఈవార్తలుతాజాగామరింతబలంపుంజుకున్నాయి.కారణం-న్యూయార్క్ వీధుల్లో ఇద్దరూ కలసి కనిపించడం!ఒక అమెరికన్ యూట్యూబర్ న్యూయార్క్ సిటీ వీధుల్లో వీడియో చిత్రీకరిస్తుండగా అనుకోకుండా కెమెరాలో అనిరుధ్,కావ్యమారన్ చిక్కారు.ఇద్దరూ నవ్వుతూ మాట్లాడుతూ రోడ్డు మీద నడుస్తున్న దృశ్యం ఆ వీడియోలో స్పష్టంగా కనిపించింది.ఆ యూట్యూబర్ ఆ వీడియోను తన ఛానల్‌లో అప్‌లోడ్ చేయగానే, నెటిజన్లు సోషల్ మీడియాలో వైరల్ చేశారు.ఈ వీడియోపై కామెంట్ల వర్షం కురుస్తోంది.సీక్రెట్ లవర్స్ దొరికేశారు సీక్రెట్ లవర్స్ దొరికేశారు!అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.ఐపీఎల్ వేదికల వద్ద మాత్రమే కనిపించే కావ్యమారన్.ఇలా అనిరుధ్‌తో కలిసి న్యూయార్క్ వీధుల్లో స్వేచ్ఛగా తిరగడం చూస్తుంటే.వీరిద్దరి మధ్య బంధం కేవలం స్నేహం మాత్రమే కాదని.అంతకు మించి ఏదో ఉందని చర్చ జోరందుకుంది.వచ్చే ఏడాదిలోనే వీరి వివాహం జరగబోతోందని,ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతోనే ఇది జరుగుతుందని కోలీవుడ్ వర్గాల్లో ప్రచారంసాగుతోంది.అయితే,గతంలో ఈ వార్తలు వచ్చినప్పుడు అనిరుధ్ టీమ్ స్పందించింది.వారిద్దరూ కేవలం మంచి స్నేహితులు మాత్రమేనని,వారి మధ్య ప్రేమ వంటిదేమీ లేదని స్పష్టం చేసింది.

# రజినీకమల్ మూవీ నుంచి తప్పుకున్న సుందర్ సి



**న్యూఢిల్లీ,నవంబర్ 12:**సూపర్‌స్టార్ రజనీకాంత్,యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ ఇద్దరూ ఒకే ప్రాజెక్ట్‌లో భాగం అవ్వడం కోలీవుడ్ చరిత్రలో అరుదైన ఘట్టం.173 పేరుతో ప్రకటించిన ఈ సినిమా అనౌన్స్‌మెంట్ వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది.రజినీ హీరోగా, కమల్ హాసన్ నిర్మాతగా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండటంతో అభిమానుల్లో అంచనాలు పెరిగాయి.అయితే ఇప్పుడు ఈ భారీ కాంబినేషన్‌పై ఊహించని షాక్ వార్త బయటకొచ్చింది.వారి నుంచి నేర్చుకున్న పాఠాలు అమూల్యంఅయితే ఇప్పుడు ఇదే ప్రాజెక్ట్‌పై వస్తున్న తాజా అప్‌డేట్ సినీ ప్రియులను షాక్‌కు గురి చేస్తోంది. ఈ సినిమా నుండి తప్పుకుంటున్నట్లు దర్శకుడు సుందర్ సి స్వయంగా ఒక లేఖ విడుదల చేశారు."అనుకోని పరిస్థితుల వల్ల 173 నుండి తప్పుకోవాలని తీసుకున్న నిర్ణయం చాలా భారమైనది. రజనీకాంత్ గారిలాంటి లెజెండరీ సూపర్‌స్టార్‌తో, కమల్ హాసన్ గారి నిర్మాణంలో సినిమా చేయడం నా కల నెరవేరినట్టే.కానీ జీవితం మనల్ని ఎప్పుడో ఒక మార్గంలో నడిపిస్తుంది. ఈ ఇద్దరు ఐకాన్లతో నా బంధం చాలా కాలం నాటిది. మా మధ్య గడిచిన ఈ కొద్ది రోజుల ప్రత్యేక క్షణాలను జీవితాంతం గుర్తుంచుకుంటాను.వారి నుంచి నేర్చుకున్న పాఠాలు అమూల్యం.ఈ అవకాశాన్ని కోల్పోతున్నా కూడా వారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ అప్‌డేట్‌తో అభిమానులు నిరాశ చెందితే హృదయపూర్వక క్షమాపణలు. మీకు మంచి వినోదం అందించడానికి కట్టుబడి ఉంటాను." అని అంటూ సుందర్ సి లేఖ విడుదల చేశారు.

# విడాకులు నన్ను ఎంతో ఆందోళనకు గురిచేశాయి: సానియా



**టాలీవుడ్,నవంబర్12:**భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా తన వ్యక్తిగత జీవితంలోని కఠిన సమయాలను గుర్తుచేసుకున్నారు. పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌తో విడాకుల తర్వాత తాను తీవ్రమైన భయాందోళనలకు గురైనట్లు సానియా ఓ టాక్ షోలో తెలిపారు.ఆ సమయంలో బాలీవుడ్ కొరియోగ్రాఫర్,దర్శకురాలు ఫరా ఖాన్ తనకు అండగా నిలిచినట్లు ఆమె వెల్లడించారు.సానియాను ఆ పరిస్థితుల్లో చూసి భయపడ్డాకఠిన సమయంలో తన ప్రాణ స్నేహితురాలు తోడుగా ఉన్నారన్నారు. మరోవైపు సానియాను ఆ పరిస్థితుల్లో చూసి భయపడ్డానని, ఏమైనా ఆమెకు తోడుగా ఉండాలని నిశ్చయించుకున్నట్లు ఫరా ఖాన్ పేర్కొన్నారు. మాలిక్‌తో సానియా 2023లో విడిపోయారు.

# కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా షేన్ వాట్సన్

**న్యూఢిల్లీ,నవంబర్ 13:**ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. జట్టు నిర్వహణ మాజీ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్‌ను అసిస్టెంట్ కోచ్‌గా నియమించినట్లు గురువారం అధికారికంగా ప్రకటించింది.ఈ నిర్ణయంతో కేకేఆర్ జట్టులో కొత్త ఉత్సాహం నెలకొంది.వాట్సన్ క్రికెట్ మేధస్సు,ఆల్‌రౌండ్ అనుభవం జట్టుకు ఎంతో ఉపయోగపడుతుందని జట్టు మేనేజ్‌మెంట్ నమ్మకం వ్యక్తం చేసింది.అద్భుతమైన కెరీర్ ఆస్ట్రేలియా తరఫున 59 టెస్టులు,190 వన్డేలు,58 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడిన వాట్సన్ ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10వేలకుపైగా పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 280 కంటే ఎక్కువ వికెట్లు పడగొట్టాడు.వాట్సన్ 2007,2015లో ప్రపంచకప్ గెలిచి ఆస్ట్రేలియా జట్టులో కీలకపాత్ర పోషించాడు.2008 నుంచి 2020 వరకు ఐపీఎల్‌లో పలు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో 145 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక వాట్సన్ ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌లో కోచ్, మెటర్ పాత్రలు పోషించాడు.వాట్సన్ మాట్లాడుతూ కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా అవతారమెత్తిన వాట్సన్.ఈ సందర్భంగా మాట్లాడుతూ.కేకేఆర్ కోచింగ్ గ్రూప్, ప్లేయర్స్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. కోల్‌కతాకు మరో టైటిల్‌ను తీసుకువచ్చేందుకు తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు. కేకేఆర్ సీఈవో వెంకీమైసూర్ మాట్లాడుతూ వాట్సన్‌ను కేకేఆర్‌ఫ్యామిలీలోకి స్వాగతించడానికిసంతోషిస్తున్నామన్నారు. ఆటగాడిగా, కోచ్‌గా అతనికున్న అనుభవం జట్టుకు ఎంతో దోహదపడుతుందని చెప్పాడు.అభిషేక్ నాయర్‌ను కేకేఆర్ ఇటీవల హెడ్‌కోచ్‌గా నియమించింది.ముంబయి మాజీ ఆల్ రౌండర్ అయిన నాయర్‌కు కేకేఆర్‌తో చాలా రోజులుగా అనుబంధం ఉన్నది.అయితే,ఐపీఎల్ 2025లో జట్టు ప్రదర్శన పేలవంగా ఉండగా.కేకేఆర్ జట్టును బలోపేతం చేయాలని భావిస్తుంది.